


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 23 మార్చి 2025


## ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగ్‌లు ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- *జిల్లాలోని రెవిన్యూ,మున్సిపల్ పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫిరెన్స్*

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ రుసుము రాయితీ పథకం కింద డబ్బులు చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగులు అందజేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఎంపీఒలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన దరఖాసుదారులకు వెంటనే ప్రొసీడింగ్లు అందజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ప్రభుత్వం ఈ నెల 31 వరకు అవకాశం కల్పించిన 25% రాయితీపై అవగాహన కల్పించి 100% దరఖాసుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు సూచించారు ఇందుకోసం వివిధ ప్రచారం మాధ్యమాలను విరివిగా వినియోగించుకోవాలని ఆటోల ద్వారా, మైక్ ల ద్వారా ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్



కమిషనర్లు ఎంపీ ఓ లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ బిల్ కలెక్టర్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో ప్రతిరోజు సమీక్ష నిర్వహించి రోజు వారు టార్గెట్లను నిర్ణీత గడువులోగా చేరుకునేలా చర్యలు చేపట్టాలని రోజువారి పురోగతిని జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు వెంటవెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫిరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాటర్డే వచ్చిందంటే అధికారులకు వీక్లీ ఆఫ్




మిగతా 2లో

## మెదక్ - సిద్దిపేట్ నేషనల్ హైవే తొనిగండ్ల ఫారెస్ట్ బ్రిడ్జి కండిషన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 8లో



## సిద్దిపేటలో గంజాయి పట్టివేత



సిద్దిపేట మేజర్ న్యూస్: నిషేధిత మత్తు పదార్థాలు కలిగి ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు సిద్దిపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్. ఈ సంధర్భంగా సిఐ తెలిపిన వివరాల ప్రకారం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మర్ఫీ పర్యవేక్షణలో సిద్దిపేట పట్టణంలోని స్థానిక రంగదాంపల్లి నుండి పొన్నాల మార్గంలో కడారి ప్రశాంత్,పుట్ల వికాస్ ల నుండి 786 గ్రాముల గంజాయి,రెండు మొబైల్ ఫోన్ లు,ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. శనివారం సంబంధిత నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ రైడింగ్ లో సిఐ శ్రీధర్,ఎస్ ఐ లు విజయ్,కిరణ్,హెడ్ కానిస్టేబుల్లు చెన్నగౌడ్,అంజయ్య, రవీందర్,కానిస్టేబుల్లు స్వామి రెడ్డి,దశమంత్,స్వామి,శరత్ చంద్ర,కార్తీక్,రవి,మణికాంత్,శ్రీనివాస రెడ్డి,జ్యోతి,మౌనిక, కవిత, మంజుల, స్వాతిలు పాల్గొన్నారు.

## మత్స్య సంపదకు సిద్దిపేట జిల్లాను దిక్సూచిగా నిలపాలి
### : తెలంగాణ ఫిషరీస్ సొసైటీ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్



సిద్దిపేట మేజర్ న్యూస్: యావత్ భారత దేశంలోనే అత్యంత ప్రాజెక్టులు కలిగి నీటి వనరులు పుష్కలంగా ఉన్న ప్రాంతంగా సిద్దిపేట ప్రసిద్ధి కెక్కిందని అటువంటి సిద్దిపేటలో మత్స్య సంపదను సృష్టించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమైనాయని ఇప్పటి పాలకులైనా పట్టించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు పిట్టల రవీందర్. తెలంగాణ ఫిషరీస్ సోసైటి మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో మత్స్య సహకార సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుపాకుల బాల రంగంతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేసీఆర్ కు సంభందిత అంశంపై పదమూడు పేజీల నివేదిక అందజేశానని తెలిపారు. గతంలో సిద్దిపేటలో జరిగిన ముదిరాజ్ మహాసభలో నాటి మంత్రి హరీష్ రావును కూడా కలిశానన్నారు. ప్రస్తుత ఎంపీ రఘునందన్ రావు దృష్టికి కూడా తీసుకువెళ్లానన్నారు. సిద్దిపేట జిల్లాలో మత్స్య సంపదపై ప్రస్తుతం ఉపాధి పొందుతున్న వారితో పాటుగా పదివేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఇక్కడ మత్స్య సంపదను ఆ స్థాయిలో ఉత్పత్తి చేసుకొని స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని మీడియా ద్వారా కోరారు.

# సాటర్డే వచ్చిందంటే అధికారులకు వీక్లీ ఆఫ్




సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : శనివారం అంటే సాధారణంగా పాఠశాల విద్యార్థులకు, ప్రైవేట్ ఉద్యోగులకు హాఫ్ డే అయినా, సంగారెడ్డి కలెక్టరేట్లో మాత్రం అధికారులకు పూర్తి రిలా క్స్. శనివారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పోస్టుమాన్ కలెక్టరేట్ లో ని ఒక ఆఫీస్ దగ్గరకు వచ్చాడు. చేతిలో ఉన్న ఓ ముఖ్యమైన ఉత్తరాన్ని సంబంధిత అధికారికి అందించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ అక్కడ ఉద్యోగుల గాలి కూడా లేదు. "ఇక్కడ ఎవరైనా ఉన్నారా?" అని డోర్ దగ్గర నిలబడి ఇద్దరిని అడిగాడు. కానీ సమాధానం మాత్రం శూన్యం. అధికారుల గదుల దగ్గరకు వెళ్లి చూసినా తలుపు మూసి ఉంది. అతను ఫోన్ చేయడానికి ప్రయత్నించాడు. సంబంధిత విభాగం నెంబర్ను డయల్ చేసి పలుమార్లు కాల్ చేశాడు. కానీ ఎవరూ లిఫ్ట్ చేయలేదు. కాస్త ఆశ్చర్యపోయిన పోస్టుమాన్, "ఇంత పెద్ద కలెక్టరేట్లో ఒకరు కూడా అందుబాటులో లేకపోవడం విచిత్రంగా అనిపిస్తోంది" అని తనలోతానే అనుకున్నాడు. ఉద్యోగుల గైర్హాజరీపై సందేహాలు ఇటీవలే ప్రభుత్వ కార్యాలయాల్లో పని గంటలపై ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసినా, సంగారెడ్డి కలెక్టరేట్కు మాత్రం ఈ నియమాలు వర్తించని సూచనలు కనిపిస్తున్నాయి. సాధారణంగా కలెక్టరేట్ అనేది ప్రజాసేవకు ప్రతిబింబం కావాలి. కానీ ఇక్కడ ఉద్యోగులకు శనివారం వచ్చిందంటే 'వీక్లీ ఆఫ్'గా మారిపోయినట్లుంది. అదే రోజున అత్యవసరంగా ఎవరికైనా సర్టిఫికేట్ కావాలి, లేఖ అందించాలి, ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలి అంటే పరిస్థితి మరీ క్లిష్టం. శనివారం అధికారుల గైర్హాజరీపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. "అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికే ఉన్నారు కదా, మరి వారికే వీక్లీ ఆఫ్ ఎలా?" అని ఒక వ్యక్తి ఆగ్రహంతో ప్రశ్నించాడు. పబ్లిక్ సర్వీసు అంటే ఏమిటి?

పబ్లిక్ సర్వెంట్ అనగానే ప్రజల సేవకు అంకితభావంతో పని చేయాలి. అయితే సంగారెడ్డి కలెక్టరేట్లో శనివారం అధికారుల గైర్హాజరీ ఈ విలువలను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆఫీస్ కు వచ్చే ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కొల్చారం మండలంలో గాలివాన బీభత్సవానికి లక్షల్లో భారీ నష్టం

***- పాతంశెట్టిపల్లి టీ జంక్షన్ ఆవరణలో ఆగమాగం***
***- ఉపాధి కోల్పోయిన యువత***
***- లక్షల్లో భారీ నష్టం కోల్పోయిన యువత***



కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండలంలోని పొతంశెట్టిపల్లి టీ జంక్షన్ తో పాటు పలు గ్రామాలలో శుక్రవారం సాయంత్రం గాలివాన బీభత్సవానికి కూలిన కరెంటు స్తంభాలు లేచిపోయిన రేకు డబ్బాలు ధ్వంసమైన కార్లు రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి. లక్షల్లో భారీ నష్టం పలువురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ ఘటనలో కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద ఉన్న హర్షిత రెస్టారెంట్ పూర్తిగా ధ్వంసం అయింది. దుర్గా వైన్స్ పక్కనే ఉన్న పర్మిట్ రూమ్ డబ్బాలు గాలి వానకు రేకు డబ్బాలు ఎగిరిపోయి వస్తువులన్ని రోడ్ల పైన చిందరవందరగా పడిపోయాయి స్తంభాలు విరిగిపడి వెంకటాపూర్ కు చెందిన రాములు అనే వ్యక్తికి కరెంట్ షాక్ తగిలి రెండు కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే గ్రామస్తులు ఆ వ్యక్తిని 108 లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోతం శెట్టిపల్లి కి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది సంగాయపేట నుండి ఘనపూర్ దారిలో చెట్ల విరిగిపడడంతో వాహనాలను వరిగంతం మీదుగా దారి మళ్ళించారు పొతంశెట్టిపల్లి టీ జంక్షన్ ఆవరణలో రేకుల షెడ్డు ఎగిరిపోయి పొలాల్లో పడ్డాయి శనివారం ఉదయం జెసిబి ట్రాక్టర్ సహాయంతో చిందరవందరంగా పడి ఉన్న ఇనుప స్తంభాలు రేకులను ట్రాక్టర్లో ఏరుకొని తీసుకువచ్చారు భారీగా భారీ నష్టం వాటిల్లింది యువత ఉపాధి కొలి పోయే పరిస్థితి ఏర్పడింది.

# పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి

## : పటాన్ చేరు డీఎస్పి రవీందర్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని పటాన్ చేరు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు.శనివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా భవిత భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పటాన్ చేరు డిఎస్పి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.18 ఎల్లా లోపు వయసు గల పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు దీనికోసం అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత తరుణంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్లో వచ్చే అవాంచిత ప్రకటనలు, మెసేజ్లకు స్పందించ వద్దన్నారు.అనంతరం సీఐ ఎం.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.పాఠశాల ప్రాంగణంలోని బండరాలను తొలగించేందుకు సొంత నిధులు వెచ్చిస్తానన్నారు.అదేవిధంగా పాఠశాల తరగతి గదులకు పెయింటింగ్, ఫర్నిచర్, గ్రౌండ్ లెవెలింగ్ తదితర అంశాలకు సంబంధించి సిఎస్ఆర్ నిధులతో బాగు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా భవిత సెంటర్ ప్రతినిధి దేవలక్ష్మి, ఎస్ఐలు దశరథ్, కృష్ణారెడ్డి, హెచ్ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు, విద్యాదేవి, లతా మాధవి,సరస్వతి, కల్పన, పద్మావతి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా నాచగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

## స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన ఆలయ ఈవో విశ్వనాథ్ శర్మ

తూప్రాన్ మేజర్ న్యూస్ : ప్రసిద్ధిగాంచిన తెలంగాణలో రెండవ యాదగిరిగుట్ట తర్వాత నాచగిరి లక్ష్మీనరసింహస్వామి ఉగ్రరూపం స్వామివారు అంటే భక్తిశ్రద్ధలతోనే కోరుకునే ప్రతి కార్యక్రమం జరుగుతుంది కాబట్టి ప్రతి ఏటా ఉగాదికి ముందు ఈ ఆలయానికి అనేక భక్తులు విచ్చేస్తుంటారు రెండవ నాచగిరిగుట్టగా ప్రసిద్ధి తెచ్చుకుంది శుక్రవారం రాత్రి 10 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభమై లక్ష్మీ నరసింహ స్వామి అమ్మవారు ఒకటయ్యారు ఆలయం నుండి అమ్మవారికి ఆలయ ఈవో విశ్వ శర్మ తలంబ్రాలు, పట్టు వస్త్రాలు కళ్యాణ మండపానికి తీసుకొచ్చి సమర్పించారు, వర్షంలో కూడా లెక్కచేయకుండా సుమారు 500 మంది వరకు స్వామి వారి కళ్యాణం లో నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో తిలకించారు, వర్షానికి ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో సుధాకర్, పాండు, ఎస్సై





పాల్గొన్నారు స్వామివారికి వేద పండితుల మధ్య వివాహం పాల్గొని స్వామివారి యొక్క కళ్యాణాన్ని వర్షాన్ని లెక్కచేయకుండా అప్పటికప్పుడు కుర్చీలో తెప్పించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు, కరుణాకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



రామాయపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతుల్లో విద్యాబోధన అందించారు.వీరిలో ప్రధానోపాధ్యాయులుగా సింధు, డీఈవోగా నవదీప్ గౌడ్, ఎంఈఓ గా సాత్విక్,లు ఉన్నారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు చక్కటి విద్యను అందించారని ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు వినోద్, శ్రీలత, రాజేందర్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్,ఇంతియాజ్ భాను, బాల్ లక్ష్మి,ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

# దామరచెరువులో ఎస్సీ వర్గీకరణ సంబరాలు



రామాయంపేట మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ ఆమోదం చెందడం పట్ల రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మాదిగ సంఘం యువకులు పాలాభిషేకం చేసి తపాసులు కాల్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ ఆమోదం చెందడం ఎంతో సంతోషంగా ఉందని ఇందుకోసం కృషిచేసిన మందకృష్ణకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు జేరిపోతుల అశోక్, అభిషేక్, జేరి పోతుల భూపతి, సందీప్, శ్రీకాంత్, బాబు, వసంత్, అనిల్ పాల్గొన్నారు.

# రేబర్తిలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం



సిద్దిపేట మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ మహిళలకు నీటి యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నీటిని ఎట్టి పరిస్థితిలో వృధా చేయకూడదని భవిష్యత్తులో వచ్చే తరానికి మనం మంచినీటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. నీటిని వృధా చేయకుండా ఉంటే పరిసరాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేయాలన్నారు. దీని ద్వారా భూగర్భ జలాలను పెంచవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలపై కలెక్టర్ ఆరా

– అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలి : కలెక్టర్ వల్లూరి క్రాంతి



కొండాపూర్ మేజర్ న్యూస్: అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు అందిస్తున్న సేవలపై శనివారం మల్కాపూర్ అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ వల్లూరి క్రాంతి పరిశీలించారు. సెంటర్లో పిల్లలతో కలిసి కూర్చొని అంగన్వాడి సేవలు ఏ విధంగా అందిస్తున్నారు. గర్భిణీలకు పిల్లలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నరు. పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలను పిల్లల కృత్యాలు నిర్వహణను పరిశీలించారు. గర్భిణీలకు. బాలింతలకు అందుతున్న సేవలన గురించి ఆరా తీశారు. ఆరోగ్యలక్ష్మి భోజనం పదార్థాలను పరిశీలించారు. 7 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు అందించే (టి హెచ్ ఆర్) టేక్ హోమ్ రేషన్ గురించి తల్లుల ద్వారా తెలుసుకున్నారు. %బూవీ.హీవీ% పిల్లల పర్యవేక్షణ గురించి. ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అంగన్వాడీ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి సెంటర్లకలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ లలిత కుమారి. తాసిల్దార్ అనిత. సిడిపిఓ చంద్రకళ. సూపర్వైజర్ విమల. శ్యామల. అంగన్వాడీ టీచర్ మార్తమ్మ. ఆయా నిరూప. అంగన్వాడి పిల్లలు గర్భిణీ స్త్రీలు . లబ్ధిదారులు పాల్గొన్నారు .

## వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసుల ధర్నా

**- తెలీక పాటి వర్షానికి పేటలో పొంగి పొర్లిన మురికి కాలువలు- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్న ప్రజలు**

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని దుర్గ భవాని మందిరం వీధిలో .. రెండవ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం కాలనీవాసులు రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.. నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి మురికి కాలువలు పొంగిపొర్లడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. దీనికి తోడు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు కూడా సక్రమంగా రావడం లేదని.. వీధి దీపాలు వెలగడం లేదని పలు సమస్యలను వారు వివరించారు.. చిన్నపాటి వర్షం కురిస్తే పెద్ద శంకరంపేటలోని పాత గ్రామపంచాయతీ వీధిలో మురికి కాలువలు పొంగిపొర్లుతున్నాయి.. మాణిక్ ప్రభు మందిరం వీధిలో.. పోచమ్మ దేవాలయం వీధిలో... పాత గ్రామపంచాయతీ నుండి భవాని కమాన్ వరకు మురికి నీరు రహదారిపై పొంగిపొర్లుతుండడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు.. పలుమార్లు సంబంధిత పంచాయితీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గత కొన్ని రోజులుగా పలు వార్డులలో సైతం మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు పట్టణవాసులు పేర్కొంటున్నారు.. పదవ



తరగతి పరీక్షల కేంద్రాల వద్ద సైతం పాల కేంద్రం వద్ద రహదారిపై నీరు నిలిచి ఉండడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు... ఇప్పటికైనా పంచాయతీ అధికారులు.. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెద్ద శంకరంపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పట్టణవాసులు పేర్కొంటున్నారు.

## మెదక్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం : జిల్లా విద్యాధికారి రాధా కిషన్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల.. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగానే జరుగుతున్నాయని.. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పరీక్ష కేంద్రాలలో సైతం విద్యార్థులకు అన్ని విధాల మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

## : సిఐటియు నాయకులు రమేష్ గౌడ్



మునిపల్లి మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా నాయకుడు రమేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం నాడు మునిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రకళకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు అధికారులకు వినతి పత్రం ఇచ్చినా.. సమస్యలను పరిష్కరించకపోవడంతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ వర్కర్లకు జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరి విధానాన్ని కొనసాగించాలని, వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, పంచాయతీ సిబ్బందిని రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాలు గ్రామపంచాయతీ వర్కర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి రవి, ఉపాధ్యక్షులు విటల్ గౌడ్, నాయకులు శ్రీనివాస్, దశరథ్ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : పాము కాటుతో మృతి చెందిన వడ్ల సుశీల కుటుంబానికి సానుభూతిగా స్థానికులు, స్థానిక నాయకులు ముందుకు వచ్చారు. రామాయంపేట మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, పెర్క రాజు రూ.5000 చొప్పున మొత్తంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానికుల మరి కొందరు తమ వంతుగా సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "సుశీల మరణం బాధాకరమని, ఆమె కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, మున్సిపల్ అధికారులు కూడా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## అంగన్వాడీ టీచర్స్ పూర్వ ప్రాథమిక విద్యా సదస్సు





కొండాపూర్ /సంగారెడ్డిమేజర్ న్యూస్:నూతన పాఠ్య ప్రణాళిక పాటించడంలో అంగన్వాడీ టీచర్స్ పూర్వ ప్రాథమిక సదస్సు కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నిర్వహించారు. పిల్లల అభివృద్ధి కావలసిన పద్ధతులను టీచర్లు ఏ విధంగా పాటించాలని అంశాలపై చర్చించారు. అంగన్వాడీ టీచర్ ఆయా సమన్వయంతో అంగన్వాడి కేంద్రాన్ని మూడు అంశాల మీద 358 మంది వ్యాసాలు రాయగ అందులో నుంచి 18 మంది

18మంది Postre prese rtation


8మంది paper presentation

4మంది panel disscussion

కొరకు ఎంపికయ్యారు కొండాపూర్ మండలం నుండి పట్నం అనసూయ గోపులారం అంగన్వాడి టీచర్ pannel సక్కుబాయి. సునంద. రేఖ postre అరుణ paper ద్వారా తమ అందించిన అవకాశాలు సాధించిన ఫలితాలు తోటి టీచర్లతో పంచుకోవడం జరిగింది ఆర్ జె డి. పి డి. సి డి పి ఓ స్ ఐదు ప్రాజెక్టుల నుండి సూపర్వైజర్స్. అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. అజీమ్ ప్రేమ్ జీ టీం దాదాపు 50 మంది ప్రదర్శన చేసిన అంగన్వాడి టీచర్లకు సర్టిఫికెట్స్ అందజేశారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**- ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు**
**: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



కొండాపూర్ మేజర్ న్యూస్:కొండాపూర్ మండలం లోని మల్కాపూర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని వివిధ తరగతి గదులలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థులు కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి వసతి కల్పించాలని,విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఓఆర్ఎస్ అత్యవసర మందులు అందుబాటులో ఉంచి వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీటిని పొదుపుగా వాడుదాం భవిష్యత్ తరాల వారికి అందిద్దాం

## ● ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భ జలాలపై అవగాహన సదస్సు : కలెక్టర్ వల్లూరి క్రాంతి

కొండాపూర్ మేజర్ న్యూస్ భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో శనివారం తెర్పోల్ గ్రామం, కొండాపూర్ మండలం, సంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో '»Sahaya NGO" స్వచ్ఛంద సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని





తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. సభాధ్యక్షులు జిల్లా భూగర్భజలశాఖ అధికారి గంగ నర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు,





నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా మరియు జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డా"డి.వైద్యనాథ్ లు మాట్లాడుతూ, భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, జిల్లా కలెక్టర్ మరియు అతిథుల ద్వారా అందచేయడం జరిగింది. జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమ-ును విధిగా చెల్లిస్తున్నటువంటి పరిశ్రమలకు సన్మానం చేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బాలరాజ్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా. మండల రెవెన్యూ అధికారి అనిత, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దశరథ్, సహాయ భూగర్భజల శాస్త్రవేత్తలు డా"సంతోష్ కుమార్, వజీయుద్దిన్, రవి, బాలకృష్ణ మరియు ఎల్లన్న, వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ మరియు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ పోయినవి

జహీరాబాద్ మేజర్ న్యూస్ : నేను అనగా నజీమ బేగం సయ్యద్ నస్రుల్లా ఇంటి నెంబర్ 3-225/A/123, యాదగిరి నగర్ కాలనీ, యూసుఫ్ గూడ చేక్ పోస్ట్ హైదరాబాద్ నివాసి, మునిపల్లి మండల పరిధిలోని బుదేరా గ్రామంలో ఇంటి స్థలం (ప్లాట్) రిజిస్ట్రేషన్ నెంబర్ 4783/2017 ఓరిజినల్ సర్టిఫికేట్ లింక్ డాక్యుమెంట్ (రిటీఫీకేషన్ డి. ఇ. ఇ. డి) పోయినవి, హైదరాబాద్ నుండి బుదేరా వస్తున్న ఆర్టీసీ బస్, బుదేరా గ్రామంలో పోయినవి, ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. ఎవరికైన పై కాగితాలు దొరికితే ఈ ఫోన్ నెం. 9849509694 సంప్రదించాలని కొరుతున్నాము.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



పాపన్నపేట మేజర్ న్యూస్: ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు. గ్రామానికి చెందిన ఊట్ల భువనేశ్వరి (33) గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. అదే విషయమై తరచూ ఇంట్లో బాధపడుతుండేది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాసేపటికి ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం అంబులెన్సులో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్తతోపాటు ఇద్దరు కుమారులున్నారు.తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణం



మునిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మన్సాన్ పల్లి గ్రామ శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా నాలుగు రోజు పాటు జాతర ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే శనివారం నాడు ఎల్లమ్మ తల్లి కళ్యాణాన్ని పూజారులు అంగరంగ వైభంగా నిర్వహించారు. అంతకు ముందు అమ్మ వారికి బోనాలను మహిళలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. జాతరలో భాగంగా ఆదివారం జరిగే పూజ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ హాజరుకానున్నారని ఆలయ నిర్వాహకులు అంతారం నరసింహ గౌడ్ తెలిపారు.

# ఎండిన వరి పంటలకు ఎకరాకు 50వేల నష్ట పరిహారం ఇవ్వాలి

## ✦ ఎండిన వరి పంటలను పరిశీలించిన సిపిఎం బృందం

సిద్దిపేట మేజర్ న్యూస్: చేర్యాల మండలం లో వర్షభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి ₹50 వేలు ఇవ్వాలని %జూవీ% జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో డిమాండ్ చేశారు,ఈరోజు చేర్యాల మండలం లోని తాడురు, చిట్యాల, దానంపల్లి, కమలాయ పల్లి, అర్జున్ పట్ల తదితర గ్రామాలల్లో ఎండిన వరి పంటలను సీపీఎం పార్టీ ప్రతినిది బృందం సందర్శించడం జరిగింది, అనంతరం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొంగర వెంకట్ మావో మాట్లాడుతు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ముందు చూపు లేకపోవడం వలన దేవాదుల ప్రాజెక్టులను నీళ్లతో నింపకపోవడం వలన గ్రామాలలో చెరువులు కుంటలు , బోర్లు బావులు అడగంటి పోయి రైతులు వేసిన వరి పంటలు మొత్తం ఎండిపోయిన పరిస్థితి ఉన్నదన్నారు, ఎకరం వారికి 30నుండి 40వేలు రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారనీ ఆయన అన్నారు, ఎండిన పంటలను దృష్టి లో ప్రతి ఎకరాకు 50వేలు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం అందించాలనీ ఆయన డిమాండ్, ప్రభుత్వాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి పంటలను సర్వే చేసి నష్ట పరిహారం అందించి మిగిలిన పంటలకు జిల్లాలో ఉన్న దేవాదుల ప్రాజెక్టు లను నీళ్లతో నింపి గ్రామాల చెరువులు కుంటాలను నింపి పంటలను రక్షించి రైతులను ఆదుకోవాలని లేని పక్షం లో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందనీ, రైతులు ఇబంధులు పడుతుంటే సిపిఎం పార్టీ ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని రైతులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం చేస్తామని ఆయన హెచ్చరించారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకి ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయడం లో విఫలం అయింది రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుచేయలేదనీ, రైతు భరోసా యాసంగి పంటలు వేసి పంటలు చేతికి వస్తున్న ఇప్పటివరకు కేవలం 3ఎకరాలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చారు మిగిలిన రైతులకు వేయనటువంటి పరిస్థి ఉందన్నారు, మిగిలిన ఏఒక్క హామీ కూడా అమలు కావడం లేదన్నారు ఇప్పటికైనా రైతు లకి ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు, ఈ పంటల



పరిశీలన బృందం లో %జూవీ% చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, మండల కమిటి సభ్యులు. సుర్ణ తిరుపతి, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు మల్కని ఎల్లయ్య, బొడిగం చంద్రరెడ్డి, చెండి రాజు, ఇరి భూమయ్య,నర్రా పోషిరెడ్డి,రెగులు, బాల్ రెడ్డీ,రాజు, బాల్రాజ్,రైతులునర్సయ్య,రాములు,మరికంటి బాల్ రెడ్డీ,బాలలక్ష్మి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బులెరా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మహిళా మృతి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: బులెరా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళ వృత్తి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగీతం గ్రామ శివారులో బుధవారం నాడు చోటుచేసుకుంది.వివర్లోకి వెళితే రేగోడ్ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మణెమ్మ రాయికోడ్ మండలం హుస్నాబాద్ గ్రామంలో బందువుల వద్ద తొట్టేల కార్యక్రమానికి ఉదయం బులేరలో వెళ్లి కార్యక్రమాన్ని ముగించుకొని సాయంత్రం వేల వస్తుండగా బులేరా డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడిపి తన నిర్లక్ష్యం వలన సిగింతం గ్రామ శివారులో బీటీ రోడ్డు పై నుంచి గుంతలో పడింది.వాహనంలో ఉన్న మణెమ్మకు (53) తలకు,మొహానికి రక్తగాయలు కాగా 108 అంబులెన్స్ లో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే రాత్రి చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారని మృతి చెందిన మణెమ్మ (53) భర్త నారాయణ బులేర డ్రైవర్ కాడల రాములు పై రాయికోడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్సై నారాయణ తెలిపారు. %ం 15 ్ఎ% 7488 బులేరలో ప్రయాణం చేస్తున్న వంకిడి యశోద,మానుష,ఆస్విత్,హారిక అనే వారికి బలమైన గాయాలయ్యాయి



అని చిపోయిన మణెమ్మ 53 భర్త నారాయణ తెలిపిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నారాయణ తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- గర్భిణీలు బాలింతలతో మాటామంతి
- ప్రతి ఒక్కరికి పోషకాహారం అందుతుందా..?
- వివరాలు తెలుసుకున్న కలెక్టర్ : క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధిజిల్లాలోని కొండాపూర్ మండలం, మల్కాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని , ప్రతిభ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం కోసం అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలు బాలింతలతో



మాట్లాడి అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి అందుతున్న సేవలను గురించి వివరాలను వారితో మాట్లాడి తెలుసుకున్నారు. సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సమయానికి టీకాలు తీసుకోవాలని ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వాడాలని సందర్భంగా మహిళలకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల ప్రకారం మహిళలకు పోషకాహారం అందించడం కోసం అభివృద్ధి కోసం అందిస్తున్న సేవలు వివరాలను కలెక్టర్ ఈ సందర్భంగా వారికి వివరించారు. అంగన్వాడి ద్వారా అందించిన సేవలను ప్రతి వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో అత్యవసర మరమత్తులపై ప్రతిపాదన సిద్ధం చెయ్యాలి

## :అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పాఠశాలలు పునః ప్రారంభనాటికి అత్యవసర మరమత్తులపై ప్రతిపాదన సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో అన్ని ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ శాఖల , జిల్లా అధికారులతో పాఠశాలలు పునః ప్రారంభనానికి అత్యవసరం మరమ్మతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖను బలోపేతం చేసే దిశగా నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తుందని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో అవసరమైన అత్యవసర మరమ్మతులు ప్రతిపాదన సిద్ధం చేసి పగడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర మరమత్తులలో మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని,తాగునీరు సమస్య పై దృష్టి సారించాలని, రూఫ్ లీకేజీ, ప్లంబింగ్, డోర్స్ ,విండోస్ మరమ్మత్తులు చేయించాలన్నారు. అద్దె ప్రాతిపదికన నడుస్తున్న సంక్షేమ పాఠశాలలు వసతి.గృహాల బిల్డింగ్స్ ఓనర్ తో మాట్లాడి మరమ్మతులు, మరుగుదొడ్లు, పూర్తి చేసి. విద్యార్థులకు ఉపయోగం లోకి



తీసుకురావాలన్నారు.వసతి గృహాలు, పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత సీనియర్ అధికారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి చంద్రకళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో దారుణం -ఐదు నెలలుగా మిస్టరీగా ఉన్న శవం ఎముకలు లభ్యం

కంది సూర్య మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిమునాపూర్ గ్రామ ధర్మసాగర్ చెరువులో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు మూడు నుంచి ఐదు నెలల క్రితం మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి ఎముకలు చెరువులో లభ్యమయ్యాయి.స్థానికుల సమాచారం మేరకు చిమునాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత భాయ్ పోలీసులకు సమాచారం అందించగా, సంగారెడ్డి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. చెరువులో పూర్తిగా ఎముకలుగా మారిన మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు, మృతునికి నల్లటి టీ-షర్ట్ మధ్యలో ఎరుపు, తెలుపు, నల్ల గీతలున్నట్లు వెల్లడించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ఎముకలను శవపరీక్ష (ఫోరెన్సిక్ పరీక్ష) నిమిత్తం పంపించినట్లు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) రవీందర్ తెలిపారు.

**అంతుపట్టని మిస్టరీ:** ఈ మృతదేహం ఎవరిదో ఇప్పటికీ అనుమానాస్పదంగా మారింది. ఆ వ్యక్తి ఎలా మృతి చెందాడు? ప్రమాదవశాత్తు ప్రమాదమా లేక మరోవేదనారా? అన్న కోణాల్లో పోలీసులు



విచారణ చేస్తున్నారు.చిమునాపూర్ గ్రామస్తుల మధ్య ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. చెరువులో ఇలా ఎముకలు బయటపడటం వెనుక ఏదో మర్మం దాగి ఉందని ఊహాగానాలు ఊపందుకున్నాయి. గత కొన్ని నెలలుగా ఎవరైనా గల్లంతైనట్టు సమాచారం ఉందేమోనని పోలీసులు అన్వేషణ చేపట్టారు.పూర్తి నిజాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: స్నానం చేసేందుకు చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కట్ట ఏసు (30) పశువులను మెపుతూ జీవితం గడుపుతున్నాడు. ఈనెల 20న పశువులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లాడు.పశువులు వచ్చిన ఏసు తిరిగి రాలేదు.చుట్టూ పక్కల గాలించిన ఆచూకీ దొరకలేదు.శనివారం పాత చెరువు వద్ద ఏసు దుస్తులు, చెప్పులు కనిపించడంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది.స్నానానికి వెళ్లిన ఏసు ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు.మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రెండో రోజు జిల్లాలో ప్రశాంతంగా

# పదవ తరగతి పరీక్షల నిర్వహణ

### - ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను తనిఖీ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: పదవ తరగతి పరీక్ష లు జరుగుతున్న సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల కళాశాల, మరియు పాఠశాల ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని శనివారం లికలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి..విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాల కోసం 24 తేదీలోగా

# దరఖాస్తు చేసుకోవాలి

### : రైతులకు వ్యవసాయ అధికారి అంజలి సూచన



మునిపల్లి మేజర్ న్యూస్: 50% సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు రైతులకు అందిస్తున్నందున ఈనెల 24వ తేదీలోగా అర్హులైన మహిళ రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజలి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఒక పాస్ ఫోటో తో పాటు దరఖాస్తు ఫిలప్ చేసి వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. ఈ పథకం మహిళా రైతులకు మాత్రమే వర్తిస్తుందని, ఈ విషయాన్ని రైతులందరూ గమనించాలని ఆమె కోరారు.

# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి



సిద్దిపేట మేజర్ న్యూస్: వడగళ్ల వర్ష బీభత్సానికి రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లోని రైతులకు భారీ నష్టం జరిగిందని మాజీ జడ్పీటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు కురవడంతో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. తక్షణ వ్యవసాయ శాఖ అధికారులు ఎంత పంట నష్టం జరిగిందో అంచన వేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

## - సి ఐ టి యు ఆధ్వర్యంలో భవన నిర్మాణం హమాలీ ట్రాన్స్ పోర్ట్ బీడీ కార్మికులు



సిద్దిపేట మేజర్ న్యూస్: అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత జీవన భృతి వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలుకై శనివారం రోజున ఇందిరాపార్క్ మహాధర్నాకు వెళ్తున్నా నాయకులను కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దుబ్బాకలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహణ%శీ% చేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు కోటి మంది అసంఘటితరంగ కార్మికులు ఉన్నారని ప్రధానంగా భవన నిర్మాణం హమాలీలు ట్రాన్స్ పోర్ట్ బీడీ కార్మికులు వంటి అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం తీసుకురావాలని హమాలీ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని బీడీ కార్మికులకు జీవన భృతి 4000రూలు కనీస వేతనాల జీ ఓ విడుదల చేయాలని ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి బోర్డు నిధులు దుబారా చేయకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. బీడీ కార్మికుల కనీస వేతన జీ ఓను అమలు చేయాలని అసంఘటిత కార్మికులందరికీ పెన్షన్ పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు 2014 పీఎఫ్ కటాఫ్ తేదీని తొలగించి జీవన భృతి రూ. 4,000/-లు అందిస్తామని బీడీ కార్మికులను పిఎఫ్ ఈఎస్ఐఐ సౌకర్యాలు కల్పిస్తామని అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ 15 నెలలు దాటినా అమలు చేయడం లేదని విమర్శించారు. అసంఘటితరంగ కార్మికులకు ప్రధానమంత్రి శ్రమయోగి మన్దన్ పథకం ఈశ్రమ్ పోర్టల్ వంటి స్కీమ్లు అసంఘటితరంగ కార్మికుల ప్రయోజనాల కోసమే తెస్తున్నామని ప్రకటించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆ స్కీం లు అమలు చేయకుండా అసంఘటితరంగ కార్మికులను కేంద్ర బిజేపీ ప్రభుత్వం మోసం చేస్తుందని కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికవర్గాన్ని కట్టు బానిసలుగా మారుస్తుందన్నారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం-1996, వలస కార్మికుల చట్టం -1979 రద్దవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోప్రక్క ఐక్యంగా కలిసి వున్న ప్రజల మధ్య మత కల్లోలాలు సృష్టిస్తూ కార్మికులు ఐక్యంగా తమ సమస్యలపై పోరాడకుండా కులాలు మతాల మధ్య కేంద్ర బిజెపి ప్రభుత్వం చిచ్చుపెడుతూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ లక్షల కోట్లు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికులు హక్కుల కొరకు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ ఎల్లం సాజిద్ లక్ష్మీనర్సయ్య మహేష్ కృష్ణాహరి మల్లేశం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



సిద్దిపేట మేజర్ న్యూస్: నిరుపేదలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో వరం లాంటిదని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన సంఘం స్వరూప ఇటీవల హాస్పిటల్ లో చికిత్స తీసుకోగా బిల్లులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి అందించగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంజూరు చేయించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 10,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన సంగం స్వరూప ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో వైద్యానికి అయినటువంటి ఖర్చుల బిల్లులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంజూరు చేయించారని ఆయన అన్నారు. సీఎం సహాయ నిధి నుండి బాధిత కుటుంబానికి చెక్కును ఇప్పించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొంది ఎవరైనా ఉంటే వారికి అండగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉన్నాడని య- ంవజన రాష్ట్ర నాయకులు అనుమండ్ల రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు మాదాస్ మురళి గౌడ్, మైనార్టీ నాయకులు రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# నాగ్సాన్పల్లి గ్రామ కార్యదర్శి శ్రీకాంత్రెడ్డి సస్పెండ్

## ఫైనల్ లేఅవుట్పై అవగాహన లోపమే కారణమా?

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామ కార్యదర్శి శ్రీకాంత్రెడ్డిని ఫైనల్ లేఅవుట్ అనుమతులు లేకుండానే మార్టిగేజ్ జారీ చేశారనే కారణంతో జిల్లా కలెక్టర్ మార్చి 5న సస్పెండ్ చేశారు. వెంచర్లకు సంబంధించి డీటీసీపీ అనుమతులు లేకుండా మార్టిగేజ్ జారీ చేసినట్లు నిర్ధారణ కావడంతో ఈ చర్య తీసుకున్నారు.

ఫిర్యాదు నేపథ్యం: తోడేలుగూడెంకు చెందిన ఎం.డి. అహ్మద్ 2024 అక్టోబర్ 8న డీపీఓకు ఫిర్యాదు చేశారు. నాగ్సాన్పల్లి గ్రామ శివారులోని పలు వెంచర్లకు ఫైనల్ లేఅవుట్ అనుమతి లేకుండానే మార్టిగేజ్ జారీ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకున్న జిల్లా కలెక్టర్, సదాశివపేట ఎంపీఓకి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన ఎంపీఓ, 2024 నవంబర్ 26న నివేదికను సమర్పించారు. ఫైనల్ లేఅవుట్ అనుమతి లేకుండానే మార్టిగేజ్ జారీ చేసినట్లు నిర్ధారణ కావడంతో, 2025 జనవరి 25న శ్రీకాంత్రెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. నోటీసు అందుకున్న 26 రోజులు గడిచినా ఆయన నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం శ్రీకాంత్రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులపై స్పందించని కార్యదర్శి: సస్పెన్షన్ ఉత్తర్వులను స్వీకరించేందుకు శ్రీకాంత్రెడ్డి ముందుకు రాకపోవడంతో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయా ఉత్తర్వులను అందజేశారు. అంతేకాదు, సస్పెండ్ అయినప్పటికీ ఆయన తిరిగి ఉద్యోగంలో చేరేందుకు పైరవీలు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

అవినీతి కోణంపై అనుమానాలు: నియమాల ప్రకారం, ఫైనల్ డీటీసీపీ లేఅవుట్ అనుమతులు లేకుండా మార్టిగేజ్ జారీ చేయడం సరైనది కాదు. రోడ్లు, మురికికాలువలు, నీటి వసతి, పార్కులు, ఇతర అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటైన తరువాతే ఫైనల్ లేఅవుట్ అనుమతి పొందాలి. ఆ అనుమతులు వచ్చిన తరువాతే గ్రామ పంచాయతీ మార్టిగేజ్ జారీ చేయాలి. అయితే, ఈ అంశంలో డీటీసీపీ అధికారుల వైఫల్యంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫైనల్ లేఅవుట్ కాపీ ఇవ్వడంలో అధికారుల అవగాహన లోపమే కారణమా? లేక పక్కా ప్లానింగ్తో మోసం జరిగిందా? అనే విషయమై గ్రామస్థుల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

అధికారుల వైఫల్యంపై విచారణ అవసరం: వెంచర్లకు అనుమతులు లేకుండానే మార్టిగేజ్ ఎలా జారీ అయిందో స్పష్టత రావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో సంబంధిత అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పిడుగుపాటుతో పాడి గేదె మృతి



సిద్దిపేట మేజర్ న్యూస్: పిడుగుపాటుకు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన ఉమ్మడి మద్దూరు మండలంలోని కమలాయపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. సందర్భంగా గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యాదగిరి అనే రైతు రోజు మాదిరిగా పాడి గేదెను మేపి తన వ్యవసాయ భావి వద్ద పశువుల కొట్టంలో కట్టేసి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురై 80000 వేల రూపాయల విలువ చేసే పాడి గేదె మృతి చెందినట్లు తెలిపారు. ఈ పాడి గేదె మృతి తో యాదగిరి కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తమను ఆదుకోవాలని రైతు యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# స్పెషల్ డ్రైవ్ తో ప్రాపర్టీ టాక్స్ వసూలు

## - పన్నులు చెల్లించేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ టాక్స్ వసూలు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో 14 బృందాలతో కమిషనర్ పి. మధుసూదన్ రెడ్డి ప్రాపర్టీ టాక్స్ వసూలు ప్రక్రియ చేపడుతున్నారు. శనివారం పారిశ్రామికవాడలోని హేమైర్ సిస్టమ్స్ పరిశ్రమ ప్రతినిధులు 6,63,230 రూపాయల ప్రాపర్టీ టాక్స్ను కమిషనర్ మధుసూదన్ రెడ్డికి చెక్కు రూపంలో అందజేశారు. అదేవిధంగా ప్రీమియర్ డివైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యజమాని వివేకానంద ముందుకు వచ్చి 3,02,446 రూపాయల ప్రాపర్టీ టాక్స్ ను అధికారులకు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గడువు సమయం దగ్గర పడుతోందని బకాయి దారులు సకాలంలో పన్ను చెల్లించాలని సూచించారు. లేనిపక్షంలో రెడ్ నోటీసులు జారీ చేసి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు. గృహ యజమానులు,పారిశ్రామికవేత్తలు పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి ఆర్ఓ టి. నర్సింలు , వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మహమ్మద్ అలీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం



సిద్దిపేట మేజర్ న్యూస్: వడగళ్ల వర్షం బీభత్సానికి రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతులకు భారీ పంట నష్టం జరిగింది. శుక్రవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండల వ్యవసాయ అధికారి నరేష్ నేలకొరిగిన మొక్కజొన్న పంటను శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని సుమారుగా 35 ఎకరాల మొక్కజొన్న పంట నష్టం జరిగిందని అన్నారు. నేలకొరిగిన మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

# అక్రమ కేసులు నిలువ జాలవు

- పోరాట యోధుడు హరీష్ రావు
- ఫోన్ ట్యాపింగ్ కేసు కొట్టివేతపై హర్షం వ్యక్తం చేసిన
: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సిద్దిపేట మేజర్ న్యూస్: ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కుట్రలు కుతంత్రాలు చేసినా సాగవని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై పెట్టిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు కొట్టివేసిన శుభ సందర్భంగా హరీష్ రావును కలిసి పుష్పగుచ్ఛాము అందజేసీ స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు మీద నమోదు చేసిన కేసులో ఎలాంటి ఆధారాలు లేనందున కేసును కొట్టివేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని అక్రమ కేసులు పెట్టే వారికి హైకోర్టు తీర్పు చెంపపెట్టన్నారు. ప్రతిపక్షాలపై కక్ష సాధించేందుకు కేసులతో వేధించాలనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు గట్టి గుణపాఠంగా నిలిచిందన్నారు. రేవంత్ సర్కార్ ఎన్ని అక్రమ కేసులు పెట్టినప్పటికీ ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం ఎప్పటికీ ఆగదని తెలంగాణ చరిత్ర లో హరీష్ రావు పోరాట యోధునిగా నిలిచిపోయాడన్నారు. ఆయనతో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రామచంద్రాపురం ఈద్గాలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ 112 డివిజన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ సింగ్, నరేష్ ముదిరాజ్ లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరం స్వయంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించి, వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, స్థానిక ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రాయితీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు



సిద్దిపేట మేజర్ న్యూస్: వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎంఎస్ పథకం ద్వారా ప్రభుత్వం 50% రాయితీపై అందించే వ్యవసాయ పనిమట్లు మద్దూరు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాటరీ స్పేయర్ 4, పవర్ స్ప్రేయర్ 4, రోటవేటర్స్2, కేజీ వీల్స్/కల్టివేటర్స్ 2, ఫర్టిలైజర్/సీడ్ డ్రిల్ 1, పనిముట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకునే మహిళా రైతులపై పట్టా భూమి కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తిగల మహిళా రైతులు భూమి పాసుబుక్ ఆధార్ కార్డు ట్రాక్టర్ ఆర్ సి పేపర్ లు జతపరచాలని సూచించారు. ఆసక్తిగల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ సూచించారు.

# బిఆర్ఎస్వి నాయకుని అక్రమ అరెస్టులు



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,ని నిజాంపేట పోలీసులు అరెస్ట్ చేసి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుండి ఎలాంటి సమాచారం లేకుండానే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. ప్రతిపక్షాల నాయకుల మీద దృష్టి పెట్టకుండా ప్రభుత్వ పాలనపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకొని ఈ అక్రమ అరెస్టులకు పాల్పడకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ ఏహ్ ఎం పథకాన్ని రెగ్యులరైజ్ చెయాలి

**- ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి**
**- కనీస వేతనాలు నెలకు రు. 26,000/- లు అమలు చేయాలి**
**: సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి భాస్కర్**




సిద్దిపేట మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ రామక్కపేట పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్లకు. సి ఐ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆషా వర్కర్లు వినతిపత్రం అందజేశారు. అనంతరం సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లడుతూ దేశంలో జాతీయ ఆరోగ్య మిషన్ స్టీరింగ్ గ్రూప్ దేశంలోని ఆశా కార్మికులు చేస్తున్న వివిధ పనులకు ప్రోత్సాహకాలను పెంచడానికి ఆమోదం తెలిపిన ఈ కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 10,09,000 మంది ఆశా కార్యకర్తలు అందరూ మహిళలు నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. ఆషాలకు తగిన భద్రతా సౌకర్యాలు లేకుండా మహమ్మారి సంక్రమణ వ్యాధుల వ్యాప్తి చెందుతున్నప్పుడు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలలో పనిచేస్తున్న ఆశా కార్మికులను ఉద్యోగులు లేదా కార్మికులుగా గుర్తించడం లేదని విమర్శించారు. ఆశాలకు సామాజిక భద్రత ఆరోగ్య బీమా చివరికి ప్రసూతి సెలవులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ( ఐ ఎల్ సి ) సిఫారసు ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలి కనీస వేతనాలు సామాజిక భద్రత పెన్షన్ చెల్లించటంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కనీస వేతనాలు నెలకు రూ. 26,000/- లుగా నిర్ణయించి పెంచాలని ఆశా వర్కర్లను గ్రేడ్ మూడవ ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని ఎన్ ఎచ్ ఎం కోసం బడ్జెట్ కేటాయింపులను పెంచాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవు,20 రోజుల క్యాజువల్ సెలవు వైద్య సెలవులను తప్పనిసరిగా ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ అమలు చేసి సీనియారిటీ ప్రాతిపదికన ఆశ వర్కర్లను పదోన్నతి కల్పించాలని విధుల నిర్వహణ కోసం ఆశ వర్కర్లకు స్కూటర్ ఇవ్వటం తో పాటు అయ్యే ప్రయాణ ఖర్చులను చెల్లించాలని డిమాండ్ చేశారు. డిజిటలైజేషన్ కోసం మంచి నాణ్యమైన టాబ్ లు డేటా ప్యాక్ నెట్వర్క్ ఇవ్వటంతో పాటు సరైన శిక్షణను అందించాలని నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లెని యెడల పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల శ్యామల భారతమ్మ అనిత లత శారద సంతోష చంద్రకళ బాబాయి శోభ నాగరాణి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బస్సును ఢీ కొట్టిన కారు

## - అందుబాటులో లేని అంబులెన్స్

- గాయపడిన వ్యక్తిని ట్రాలీ ఆటోలో తరలింపు





కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కొల్చారం సమీపంలో ఉన్నటువంటి లోతు వాగు క్రాసింగ్ 765డి గల హైవే రోడ్డుపై లోతు వాగు ప్రాంతంలో కౌడిపల్లి మండల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కురుమ మల్లేష్ యాదవ్ ఆల్టో కారు బస్సుకు ఢీ కొట్టిన ఆల్టో ఏ పి 36 ఏ స్5263 గల కారు బస్ టి స్ 15 యు బి 0448 ని డి కొట్టుకుంది సమయానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఆ సమయంలో అందుబాటులో ఉన్నటువంటి ట్రాలీ ఆటోలో మెదక్ ఏరియా ఆసుపత్రికి గాయపడిన వ్యక్తిని హుటాహుటిన తరలించారు.

# బి ఆర్ ఎస్ వి విద్యార్థుల అక్రమ అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదు

**: బి ఆర్ ఎస్ వి దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు అస రాజశేఖర్**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన భారత్ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని బి. ఆర్. ఎస్. వి.దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు ఆస రాజశేఖర్ అన్నారు. ఈ సందర్బంగా శనివారం రోజున ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ నెలకొని 15 నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దురదృష్టకారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ పూర్తిస్థాయిలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యం అవుతుందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 15% విద్యా రంగానికి కేటాయించాలని బి. ఆర్. ఎస్. వి. విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమములో భాగంగా ముట్టడికి రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బి. ఆర్. ఎస్. వి. దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు ఆస రాజశేఖర్ సోషల్ మీడియా నాయకులు ముచ్చర్ల అఖిల్ బట్టు లక్ష్మణ్ పర్సస్వామి హార్ద్ వర్కర్ పందు పాతూరు చందు రెడ్డి కెపిఆర్ సేన అధ్యక్షులు బాల్ రెడ్డి లను అరెస్ట్ చేసి దుబ్బాక పోలీస్ స్టేషన్ కి తరలించ్చారు.

# నీవు చేస్తే సంసారం... ఎదుటివారు చేస్తే వ్యభిచారమా..?



గజ్వేల్ మేజర్ న్యూస్ : పేదల పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించిన ప్రతాప్ రెడ్డి తన ఆస్తులు కాపాడుకునేందుకే కెసిఆర్, హరీష్ రావులకు చెంచాగా మారి గులాంగిరి చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కుకునూర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేపట్టిన పోరుబాటతో కెసిఆర్, హరీష్ రావుల అక్రమాలు బయట పడుతుండడంతో జీర్ణించుకోలేక పోతుండగా, నర్సారెడ్డి చేతిలో చిత్తుగా ఓడిన నీకు సిగ్గు రాలేదని విమర్శించారు. ముఖ్యంగా టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యేలను మద్యం మత్తులో ముంచి నిలువునా దోపిడీ చేయగా, నీ బోరు బండ్ల వ్యవహారం, రియల్ ఎస్టేట్ దోపిడి, అక్రమ రిజిస్ట్రేషన్లు, కబ్జాలను గజ్వేల్ ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఎద్దేవా చేశారు. అయితే నర్సారెడ్డి రాజకీయ ప్రవేశంతో వందకు పైగా ఉన్న పచ్చటి పంట పొలాలను కోల్పోగా, ఆయనను విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రాజకీయ స్వార్థం, కుట్రలకు నర్సారెడ్డి బలి కాగా, బిఆర్ఎస్ ద్వారా వచ్చిన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ పదవిని తృణప్రాయంగా వదిలినట్లు స్పష్టం చేశారు. నాటి నుండి నేటి వరకు నమ్మిన వారిని నట్టేట ముంచడం నీకు వెన్నతో పెట్టిన విద్య కాగా, ఆర్డిసి చైర్మన్ పదవితో ప్రతినెల వచ్చే రూ 3 లక్షల జీతభత్యాలు, ఇతర అలవెన్సులు వదులుకున్నది నిజం కాదా? అని నిలదీశారు.

అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే తమ పార్టీలోకి ఫిరాయించేందుకు నువ్వు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఇక కెసిఆర్, హరీష్ దొరల చేతుల్లో బందీగా, కీలుబొమ్మగా మారినట్లు ఆరోపించారు. మల్లన్న సాగర్ నిర్వాసితులను నిండా ముంచిన పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించగా, వారి ఉసురు తగిలి మాడి మసైపోక తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన బాధితులు నిన్ను, నీ తాబేదార్ కెసిఆర్ ను త్వరలోనే తన్ని తరిమేయడం ఖాయమని జోస్యం చెప్పారు. ముఖ్యంగా నిర్వాసితులకు అరచేతిలో వైకుంఠం చూపి నిండా ముంచిన కెసిఆర్, హరీష్ రావులు వారి పక్షాన పోరాటం చేయాలని, వారి సమస్యలను అసెంబ్లీలో లేవనిత్తాలని, కెసిఆర్ ఫా%శీ%హౌజ్ వీడాలనే డిమాండ్ తోనే మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోరుబాట పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంతో సంబంధంలేని కెసిఆర్, హరీష్ రావుల విష కౌగిలిలో బందీ అయి నీతిమాలిన రాజకీయాలు చేస్తావో...? లేకుంటే సర్వం కోల్పోయిన అమాయక గజ్వేల్ ప్రజల కోసం పోరాటం చేస్తావో నువ్వే తేల్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పద్ధతి మార్చుకో... లేనిపక్షంలో నిర్వాసిత గ్రామాల ప్రజలతో కలిసి చలో బూరుగుపల్లి, చలో సిద్దిపేట, చలో ఎర్రవల్లి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి డాక్టర్ వహీద్ నాయకులు గుంటుకు శ్రీను అమరేందర్ నేత నాగరాజ్ బాలు అరుణ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ప్రజలకు చేసింది ఏమీ లేదు

## : రామగుండం ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



సిద్దిపేట మేజర్ న్యూస్: : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి న నుండి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరి కన్నీటి గోస పేరుతో ఆరు రోజులుగా ఆయన చేస్తున్న మహా పాదయాత్ర సిద్దిపేట జిల్లా మర్కు క్ మండలం లోని గణేష్ పల్లి నరసన్నపేట ఎర్రవల్లి మీదుగా కెసిఆర్ ఫామ్ వ్యవసాయ క్షేత్రం చేరుకుంది. ఈ సందర్భంగా మార్కుక్ మండలంలోని గణేష్ పల్లి లో అయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులు కుంగాయని అబద్ధం ప్రచారం చేసి ఇప్పుడు రైతులకు, ప్రజలకు సాగు తాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. రాష్ట్రం సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రం సాగునీటికి గోసా పడుతున్న ప్రజలసమస్యలు తెలిపేందుకే పాదయాత్ర కొనసాగిస్తున్నానని తెలిపారు. గోదావరి కన్నీటి గోస పాదయాత్రలో భాగంగా మండల బివిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మండల మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి నడిచారు. అనంతరం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అనేక బూటకపు అబద్ధాలు అసత్యపు ప్రచారాలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మాయమాటలు చెప్పి గద్దినెక్కారని అన్నారు. ఇప్పటికే 18 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి హామీలు అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, ఎంపిటిసిలు కృష్ణ యాదవ్, నరేందర్, సంతోష్ రెడ్డి, సాయిని మహేష్, బాపు రెడ్డి, సుధాకర్ రెడ్డి, పత్తి బాబు, సంతోష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శత జయంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

## : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్



సిద్దిపేట మేజర్ న్యూస్: చేర్యాల : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. శనివారం చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో సీపీఐ, ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక భూమిక పోషించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అక్రమ కేసులు, జైలు నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్ర సాధన ఉద్యమంలో జాతీయస్థాయిలో ఒకే మాట ఒకే బాట అనే నినాదంతో రాష్ట్రం సాధించేంతవరకు పోరాడిందని గుర్తు చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ శతజయంతి వారోత్సవాల సభ సందర్భంగా ఈనెల 25న గాంధీ చౌరస్తా నుండి అంగడి బజారు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం షాదిఖాన ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి లు హాజరుకానున్నట్లు తెలిపారు. సీపీఐ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, పొన్నబోయిన మహేందర్, దండబోయిన వెంకటేష్, బింగి లింగం, శిగుళ్ల నరేష్, పోకల కనకయ్య, దండబోయిన కనకయ్య, పోన్నబోయిన కనకయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, చిగుళ్ల బాబు, కుక్కల శ్రీకాంత్, మ్యాక ఎల్లయ్య, మ్యాక సిద్దయ్య, శిగుళ్ల నాగరాజు, పోతుగంటి భరత్ కుమార్, చింతల నకుడు, కనకయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఎల్ఓసి అందజేత

సిద్దిపేట మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన మంతెన బాల్ రెడ్డి మనుమడు నిమ్మ మన్విత్ వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. వినికిడి యంత్రం వాడితే బాలుడి సమస్య పరిష్కారం అవుతుందని వైద్యులు చెప్పారు. వినికిడి యంత్రం కొనే స్థోమత మన్విత్ కుటుంబానికి లేకపోవడంతో మద్దూరు మండల మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ ద్వారా 7 లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. వినికిడి యంత్రం కొనుగోలు కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కి మన్వీత్ కుటుంబ సభ్యులతో పాటు మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెదక్ - సిద్దిపేట్ నేషనల్ హైవే తొనిగండ్ల ఫారెస్ట్ బ్రిడ్జి కండిషన్ పరిశీలించిన

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట మేజర్ న్యూస్ : శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారు మెదక్ టు సిద్దిపేట ఎన్ చ్ 765 డీజీ 12 కిలోమీటర్లు బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పటిష్టంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక రోడ్డు త్వరగా ఏర్పాటు చేయాలని ఆదికారులను ఆదేశించిరు. అదే విదంగా కొత్తగా నిర్మించబోయే బ్రిడ్జ్ కు సద్యమైనంత త్వరగా అన్నీ అనుమతులు తెచ్చుకొని అతి వేగంగా వర్షాకాలం రాకముందే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన రెండో రోజు

## పదో తరగతి పరీక్షలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో పదో తరగతి పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా జరిగాయి.జిన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన గురుకుల పాఠశాల కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.బొల్లారం మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలను సీఐ ఎం.రవీందర్ రెడ్డి తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు సిబ్బందితో పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పరీక్షలు జరిగేలా చూస్తామని సీఐ తెలిపారు.సీఐ వెంట హెచ్ఎం మంగీలాల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పది పరీక్షలు బాగా రాసి మండలానికి

## మంచి పేరు తేవాలి ఎస్సై నారాయణ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మండలానికి మరియు మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రాయికోడ్ ఎస్సై నారాయణ సూచించారు పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో రాయికోడ్ విద్యార్థులకు ప్రత్యేక సూచనలు చేశారు పరీక్ష కేంద్రాలకు సమయానికి ముందే చేరుకోవాలని పరీక్షలు భయం ఆందోళనకు గురికాకూడదని తెలిపారు లేనిపోని ఆలోచనతో మానసికంగా కృంగి తొంగిపోవద్దని ఎలాంటి ఒత్తిడి లేకుండా ఎట్టి పరిస్థితుల్లో దిగులు చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్సై నారాయణ సూచించారు.